epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 226 | ఆదివారం | 16.02.2025



2 లో

## మార్గదర్శకుడు సేవాలాల్

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- జిల్లాలో ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి
- నివాళులర్పించిన ప్రముఖులు

**జనగామ జిల్లా** పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని సేవాలాల్ ఆలయ ప్రాంగణంలో సద్గురు శ్రీసంత్ సేవాలాల్ జయంతిని శనివారం గిరిజనులు నాఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ముఖ్య అతిధులు హాజరయ్యారు. రాజీవ్ చౌరస్తాలో గిరిజనుల సాంప్రదాయ వస్త్రాలను ధరించి ఆటపాటలతో సందడి చేశారు. సేవాలాల్ మహరాజ్ మార్గ దర్శకుడని కొనియాడారు.

- మన చౌరాస్తా, పాలకుర్తి



## సమయాన్ని వృథా చేయొద్దు

- టెన్త్ విద్యార్థుల ప్రేరణలో కలెక్టర్ రిజ్వాన్ బాషా

3 లో

## ఘనంగా ఉర్సు ఉత్సవాలు

- పాల్గొన్న స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

3 లో



General News



# మార్గద్శకుడు సేవాలాల్

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి
- నివాళలు అర్పించిన ప్రముఖులు

**పాలకుర్తి, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని సేవాలాల్ ఆలయ ప్రాంగణంలో సద్గురు శ్రీసంత్ సేవాలాల్ జయంతిని శనివారం గిరిజనులు నా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ముఖ్య అతిధులు హాజరయ్యారు. రాజీవ్ చౌరస్తాలో గిరిజనుల సాంప్రదాయ వస్త్రాలను ధరించి ఆట పాటలతో సందడి చేశారు. రాజీవ్ చౌరస్తా నుంచి ఆలయ ప్రాంగణం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సేవాలాల్ మహరాజ్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకొవాలన్నారు. బంజారా సమాజానికి గొప్ప మార్గదర్శకులుగా, సమాజ సాంస్కృతిక, ఆధ్యాత్మిక అభ్యున్నతికి విశేషంగా సేవ చేశారన్నారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. సేవాలాల్ బోధనలు బంజారా సమాజానికి మాత్రమే కాకుండా, సమస్త మానవాళికి ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. సేవాలాల్ గారి సిద్ధాంతాలు, సద్గుణాలు సమాజంలో సత్యం, ధర్మం, సమానత్వం స్థాపనకు దోహదపడతాయని పేర్కొన్నారు. టీఎస్ కే తండాలోనూ సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల భాస్కర్ నాయక్, బ్లాక్ అధ్యక్షుడు సత్యనారాయణ, మండలాధ్యక్షుడు కుమారస్వామి, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల ఆరాధ్య దైవం సేవాలాల్

**జనగామ, మన చౌరాస్తా :** లంబాడీ, గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో బంజారాల సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ మూడ్ లక్ష్మణ్ నాయక్ ఇంటి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని లంబాడీ, బంజారా నాయకులు హాజరయ్యారు ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మూడ్ లక్ష్మణ్ నాయక్, డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, అజ్మీరా స్వామినాయక్, భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ దేశంలో 12 కోట్ల మంది బంజారా జాతి బిడ్డలు ఉన్నారని, వారి అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో పూజారి భిక్కు నాయక్, భూక్యా వాసు నాయక్, లకావత్ నరేష్ నాయక్, డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ రఘు నాయక్, కుర్ర రాజేందర్, ధారావత్ నాగేందర్, బానోత్ హరిలాల్, అజ్మీర సురేష్, భానోత్ జయరాం, లాల్మ నాయక్, ధరావత్ శంకర్ , ధరావత్ మహేందర్, కొర్ర కాలురామ్ రామావత్, మీట్యా నాయక్, లచ్చిరాం దస్రు, సోముల కీమా, నవీన్ నాయక్, కిషన్ గోర్ సింగ్, జితేందర్, బాలు నాయక్, వాకుడోత్ అనిత, శివరాం, వెంకన్న, వెంకటేశ్వర్లు, పాండు మహేష్ పాల్గొన్నారు.అలాగే పట్టణంలోని జయశంకర్ నగర్ కాలనీలో కూడా సేవాలాల్ జయంతి నిర్వహించారు. అజ్మీర స్వామి నాయక్, భూక్య తులసి రామ్ నాయక్, గూగులోతు కనకరాజు నేనావత్ రాజు తెజావత్ మల్లేష్, గూగులోతు శ్రీను నాయక్, తేజావత్ సంతోష్, రామావత్ మీటియా, గూగులోతు రాజు పాల్గొన్నారు.








## పుస్తకాల అందజేత

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** జనగామ జిల్లా లింగాల ఘణపురం ఆదర్శ పాఠశాల విద్యార్థులకు కావలసినన్ని కథల పుస్తకాలు అందుబాటులోకి వచ్చాయి. ఎన్ ఆర్ ఐ వాసవి క్లబ్ బాధ్యులు ఈ బడి విద్యార్థుల కోసం కథలు, అభినయ గేయాలు, సాహిత్యం, వారసత్వ వివరాలు పొందుపర్చిన రెండు వందల పుస్తకాలు అందించారు. ఎంఈవో వడాల విష్ణు మూర్తి , ప్రిన్సిపల్ సునీత , తెలుగు ఉపాధ్యాయుడు మీసాల సుధాకర్, ప్రారంభించారు. ప్రిన్సిపల్ గ్రంథాలయం కోసం ప్రత్యేకంగా విశాలమైన గది,పుస్తకాలు అమర్చే బీరువా, విద్యార్థులు ప్రశాంతంగా చదివేందుకు కుర్చీలు బల్లలు ఏర్పాటు చేశారు. విద్యార్థి స్థాయినుంచి పుస్తక పఠనం, విషయావగాహన, తిరిగి సొంత మాటలతో కథలు చెప్పించడం జరుగుతుందని సుధాకర్ తెలిపారు.




## 18న చలో రైల్ నిలయం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ స్టేషన్లోని రైల్వే కార్మికులు దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలపై పరిష్కారానికి రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 18న చలో రైల్ నిలయం కార్యక్రమాన్ని చేపట్టాలని జనగామ రైల్వే స్టేషన్ లోని వాల్ పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విన్నపించారు. ఈ కార్యక్రమంలోని చైర్మన్ తిరుపతి రావు, సెక్రటరీ దేవరాజు ఏలేందర్, శ్రీశైలం, నక్క తిరుపతి, మద్దూరి రమేష్, యూత్ కన్వీనర్ జోగు భాస్కర్, రమేష్, మహేష్, స్టేషన్ మాస్టర్ సుధన్షు తదితరులు పాల్గొన్నారు.




## పేదల ఆశాజ్యోతి ధర్మభిక్షం

**జనగామ, మన చౌరాస్తా :** పేద ప్రజల ఆశాజ్యోతి, బడుగుల నాయకులు మాజీ ఎంపీ ధర్మబిక్షం గౌడ్ అని మాజీ ఎమ్మెల్యే గౌడ సంఘం నేత పాముకుంట్ల కుమారస్వా మిగౌడ్ కొనియాడారు. శనివారం ధర్మభిక్షం జయంతిని పురస్కరించుకుని జనగామ గౌడ సంఘం ఆధ్వర్యంలో జనగామలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు దూలం రాంనర్సయ్య, బొమ్మగాని మురళీధర్ గౌడ్, బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, అలేటి నరేందర్, డాక్టర్ కసాబు శ్రీను, బండపల్లి సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

Local News





# సమయాన్ని వృథా చేయొద్దు

- ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా దృష్టి సారించాలి
- పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి
- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** 2024-25 పదో తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధతకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, అందుకు అనుగుణంగా చదవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విద్యార్థులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని గీతాంజలి పబ్లిక్ పాఠశాలలో ఎస్సీ, బీసీ, మైనారిటీ వసతి గృహాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలపై ప్రేరణ, అవగాహన తరగతుల కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా పది పరీక్షలకు 31 రోజుల వ్యవధి మాత్రమే ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ సమయాన్ని వృథా చేయొద్దని, ప్రతి క్షణాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఏ, బీ, సీ, డీ విభాగాల వారీగా సిలబస్ ను పూర్తిచేసుకోవాలని, ఇప్పటివరకు నేర్చుకుంది, చదివింది ఒక ఎత్తు అయితే పరీక్షలు పూర్తయ్యేంత వరకు విద్యార్థులు చేసే కృషి చాలా ప్రాధాన్యత కలిగిందన్నారు.

వార్షిక పరీక్షల సన్నద్ధతకు ఆరు సూత్రాలను తప్పనిసరిగా అనుసరించాలని, వాటిలో యాక్షన్ ప్లాన్, స్మార్ట్ వర్క్, ఆరోగ్యం, మంచి నిద్ర, సాధన, ప్రేరణ వంటి సూత్రాలను పాటిస్తూ ప్రతి విద్యార్థి పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి, రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఎస్సీడిఓ విక్రమ్, మైనారిటీ సంక్షేమ ప్రిన్సిపాల్స్ కుమారస్వామి, అనిల్ బాబు, ఎస్సీ, బీసీ వసతి గృహాల అధికారులు, నిపుణులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**జనగామ, మన చౌరాస్తా :** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని, అందుకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియపై సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై సెక్టార్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలకు మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 12 పోలింగ్ కేంద్రాలకు గాను 1,002 ఓటర్లు ఉన్నారని తెలిపారు. అలాగే ఒక రూట్ కు మూడు మండలాల చొప్పున నాలుగు రూట్ లను ఏర్పాటు చేశామని, నలుగురు సెక్టోరియల్ అధికారులను నియమించామని, అందులో భాగంగా మొదటి రూట్ లో జనగామ, లింగాల ఘనపురం, రఘునాథపల్లి మండలాలు ఉండగా, రెండవ రూట్ లో కొడకండ్ల, దేవరుప్పుల, పాలకుర్తి మండలాలు, మూడవ రూట్ పరిధిలో చిల్పూర్, ఘనపూర్ (స్టేషన్), జాఫర్గడ్ మండలాలు రాగా, నాలుగవ రూట్ పరిధికి నర్మెట, బచ్చన్నపేట, తరిగొప్పుల మండలాలు వస్తాయని వెల్లడించారు. ఈ ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించుటలో పీఓలు, ఏపీఓలు, ఓపీఓల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అందుకోసం 17 మంది పీఓలు, 18 మంది ఏపీఓలు, 37 మంది ఓపీఓలు, 18 మంది మైక్రో అబ్జర్వర్ లకు విధులు కేటాయించామన్నారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, సెక్టార్ అధికారులు, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పొన్నాల
# జన్మదిన వేడుకలు

**జనగామ, మన చౌరాస్తా :** మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య జన్మదినం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ చౌరస్తాలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ఎండీ మాజీద్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ మార్కెట్ చైర్మన్ లు బాల్దే విజయ సిద్ధి లింగం, బండ పద్మ యాదగిరి రెడ్డి, జనగామ పట్టణ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తాళ్ల సురేష్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పసుల ఎబెల్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు సమద్, జుకంటి శ్రీశైలం, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, సౌడా మహేష్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఊల్లెంగుల సందీప్, పార్టీ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం, మైనార్టీ నాయకులు ఎండీ అన్వర్ పాషా, అబ్బాస్, మతిన్, జహంగిర్, ఎండీ గులాం పాషా, యాకుబ్ పాషా, ఎం.డి ఫయాజ్ సుల్తాన్, గోవింద్ రెడ్డి తుంగ సతీష్, ఎం.డి ఆజామ్, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి రాజకుమార్, సోమేశ్వర్, కిట్టు, మదూరి రాజు, ఎండీ మొయిస్, నర్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఉర్సు ఉత్సవాల్లో ఎమ్మెల్యే కడియం

**స్టేషన్ ఘనపూర్, మన చౌరాస్తా :** ధర్మసాగర్ మండలం రాయగూడెం గ్రామంలోని దర్గా హజ్రత్ ఖాదర్ షా బాపు సైలనీ హార్మనీ ఉర్సు ఉత్సవాలకు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలు మత సామరస్యతకు ప్రతీకలని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కులమతాలకు అతీతంగా దర్గాల వద్ద ప్రార్ధనలు జరుపుకుని తమ కోరికలను నెరవేర్చుకుంటారని తెలిపారు. దర్గా అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని దర్గా నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# గురుకులాలను పరిశుభ్రంగా ఉంచాలి

## అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** గురుకులాలను పరిశుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం స్టేషన్ ఘన్‌పూర్ లోని సోషల్ వెల్ఫేర్ గురుకులాన్ని ఆయన సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ముందుగా సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. భోజన శాల, వంటగదిని సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సౌకర్యం పరిశీలిస్తూ, మరుగుదొడ్లు మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. లైబ్రరీని, ల్యాబ్ ను సందర్శించారు. గ్రంథాలయ నిర్వహణ పట్ల సంతృప్తి ని వ్యక్తం చేశారు. తదనంతరం క్లాస్ రూము లోని ఇంటర్ 2వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ప్రణాళికతో విద్యానభ్యసించాలని, నిర్ధేశించుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు.అనంతరం కొత్తగా ఏర్పడిన స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ ని ఆకస్మికంగా సందర్శించారు. రికార్డుల నిర్వహణను పరిశీలిస్తూ 100 శాతం పన్నులు వసూళ్లు చేపట్టాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట స్టేషన్‌ఘన్‌పూర్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి, ఏపీడీవో, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.






# వైభవంగా మడేలయ్య కల్యాణం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండల కేంద్రంలో శనివారం రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీ మల్లేశ్వరస్వామి, సీతల దేవి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా రజక సంఘం పురుషులు అంతా జల కడవలతో గుడిని శుద్ధిచేసి సమర్పించిన శుద్ధి అనంతరం శ్రీమల్లేశ్వరస్వామి, సీతాదేవి కళ్యాణం రంగా రంగా వైభవంగా జరిపించారు. సాయంకాలం అనగా ఏడు గంటల ప్రాంతంలో బోనాలు సమర్పించారు. వేడుకల్లో భాగంగా రజక సంఘం కుటుంబ సభ్యులంతా నేడు (ఆదివారం) వనభోజనాలకు వెళ్లనున్నారు.






'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812